
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 71 | శుక్రవారం 29 మే 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## 'కూటమి ప్రభుత్వం మహిళల్ని
# ఓటు బ్యాంకుగా కాదు



- విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోంది'
- మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిదన్న మంత్రి
- మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా అభివర్ణించిన అనిత

హైదరాబాద్

ఎన్డీఏ కూటమి మహిళల్ని ఓటు బ్యాంకుగా కాకుండా విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిదని వ్యాఖ్యానించారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్త ఎంతోసెంటిమెంటుగా భావించే మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా మంత్రి అభివర్ణించారు. ఎన్టీఆర్ మహిళలకు ఆత్మగౌరవాన్ని కల్పించారని మంత్రి అనిత గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు మహిళలకు ఆర్థిక గౌరవం కల్పించారని కొనియాడారు. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం ఓ ముందడుగు వేసిందని వివరించారు. ఇతర రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీని అనుసరించాలని హోంమంత్రి అనిత ఈ సందర్భంగా హితవు పలికారు. "కూటమి ప్రభుత్వం - మిగతా3లో



## క్వాడ్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

- చైనా విమర్శలకు భారత్ కౌంటర్
- క్వాడ్ కూటమి ఇండో పసిఫిక్‌లోని ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్న భారత్
- ఏ దేశానికి వ్యతిరేకంగా కాదని వెల్లడి
- క్వాడ్ కూటమిపై చైనా విమర్శలను తిప్పికొట్టిన ఇండియా
- ఇండో పసిఫిక్ ప్రజల ప్రయోజనాల కోసం క్వాడ్

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు
# త్వరితగతిన చేపట్టాలి



- సీఎం చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుపై సమీక్ష నిర్వహించిన సీఎం
- 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు
- కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు వెల్లడించిన చంద్రబాబు

హైదరాబాద్

ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి ఆ మేరకు విద్యుత్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అదే విధంగా ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు. మొత్తం 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్ జరగాలని చంద్రబాబు సూచించారు. - మిగతా3లో




## కేదారనాథ్‌లో వీవీపీ దర్శనాలకు చెక్

- ఇకపై ఎవరైనా రూ.1100 టికెట్ తీసుకుంటేనే ఎంట్రీ!
- కేదార్‌నాథ్‌లో ఇకపై రూ.1100 టికెట్
- వీవీపీ సంస్కృతికి చెక్ పెట్టేలా ఆలయ కమిటీ కీలక నిర్ణయం

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు
# ముహూర్తం ఫిక్స్

- జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది.
- ఆ రోజే రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం.
- సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం
- తొలి విడతలో కేటాయించిన ఇళ్లల్లో లక్ష ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకోగా..
- జూన్ 1న గృహప్రవేశాలు చేయనున్నారు




హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆ రోజున ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం కొరారి గ్రామంలో రెండో విడత ఇళ్లను మంజూరు చేయనున్నారు. సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన చాలామంది పేదలు రెండో విడత ఇళ్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం మంజూరు చేయనుండటంతో ఫుల్ ఖుషీ - మిగతా3లో




## హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు
# సర్కార్ గ్రీన్‌సిగ్నల్

- జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం పైలట్ ప్రాజెక్టు కింద 12వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి
- ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ

హైదరాబాద్

సొంతింటిలో నివసించాలనేది అనేక మంది పేదల కల. దీనిని సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. ఇప్పటికే తొలివిడతో చాలావరకు ఇళ్లు పూర్తయ్యి ప్రారంభోత్సవాలు చేసింది. అయితే రాజధాని - మిగతా3లో



## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్ప, విద్యార్థుల భవిష్యత్‌పై శ్రద్ధ లేదు

- సీబీఎస్ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనం
- కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోని వైనం
- దీనిపై మండిపడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## దేశంలో నైరుతి రుతుపవనాలు

- ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలు: ఐఎండీ
- ఈశాన్య ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదు
- మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉండొచ్చని అంచనా



## సెక్యులర్ ఓటు బ్యాంకును
# తొలగించే కుట్ర




- పీసీసీ చీఫ్ ఆరోపణ
- గాంధీభవన్‌లో సర్‌పై అవగాహన తరగతులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ
- కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై నాయకులకు అవగాహన
- బీజేపీపై విమర్శలు చేసిన పీసీసీ చీఫ్

హైదరాబాద్

సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై పార్టీ నాయకులకు అవగాహన కల్పించేందుకు గాంధీభవన్‌లో పీసీసీ రాజకీయ వ్యవహారాలు, అడ్వైజరీ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఏఐసీసీ శిక్షణ విభాగం నుంచి - మిగతా3లో

## 'రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3నెలల్లోపు వెలువరించాలి'



- హైకోర్టుల్లో విచారణల జాప్యంపై సుప్రీం
- బెయిల్ దరఖాస్తులపై విచారణ పూర్తైన రోజే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశం
- బెయిల్ లేదా శిక్ష నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే సంబంధిత జైలు అధికారులకు పంపాలన్న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం

# హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

నగరంలో నివసించే పేదల ఇళ్ల నిర్మాణానికి మరో కొత్త పనికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధి (క్యూర్)లో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్? ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఐజీ, ఎల్?ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు హౌసింగ్? బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం లక్ష ఫ్లాట్లను నిర్మించనుంది. దీనిలో భాగంగా పైలట్? ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎల్?ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్?, రూ. 5 లక్షల సబ్సిడీ ఇవ్వనుంది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో వీటిని నిర్మించనున్నారు. వివరాల్లోకి వెళితే

### కోర్ పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో హౌసింగ్ బోర్డు అఫర్డబుల్ ఫ్లాట్లు నిర్మించనుంది. కేపీహెచ్‌బీ, బాగ్‌లింగంపల్లి, తదితర ప్రాంతాల్లో గతంలో చేపట్టిన విధంగా ఎల్ఐజీ, ఎంఐజీ ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనుంది. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్లను నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అల్పాదాయ వర్గాలకు 70 వేలు, మధ్యతరగతి ప్రజలకు 30 వేల ఫ్లాట్లు నిర్మిస్తారు.

### హౌసింగ్ బోర్డు సొంత నిధులతో నిర్మాణం

పైలట్ ప్రాజెక్టులో భాగంగా 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపట్టనుంది. ప్రభుత్వ బడ్జెట్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ బోర్డు సొంత నిధులతోనే ఈ ప్రాజెక్టులు చేపట్టనుంది. ఎల్‌ఐజీ యూనిట్లలో భూమిని లబ్ధిదారులకు ఉచితంగా కేటాయిస్తారు. నిర్మాణ ఖర్చులో రూ. 5 లక్షల సబ్సిడీ ఇస్తారు.

### ప్రాజెక్టు వివరాలు త్వరలో

హౌసింగ్ కమిషనర్, క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లు ఈ ప్రాజెక్టుల కోసం భూములు ఎంపిక చేసి టైటిల్ వివాదాలు, ఈసీ, రోడ్ల సదుపాయం వంటివి ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించి కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సర్వే, నోటిఫికేషన్ల జారీ, విధివిధానాల ఖరారు వంటి అధికారాలను హౌసింగ్ బోర్డు వీసీకి ప్రభుత్వం అప్పగించింది. డబల్ బెడ్ రూం ఇళ్ల జీవోకు అనుగుణంగా టెండర్లు, ప్రొక్యూర్‌మెంట్ చేపట్టవచ్చని తెలిపింది. ఇటీవల మంత్రివర్గం తీర్మానం మేరకు గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాజెక్టుల పూర్తి వివరాలను హౌసింగ్ బోర్డు త్వరలో ప్రకటించనుంది.

### తొలివిడతలో 1.32 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

అయితే ఇటీవల రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి ఇందిరమ్మ ఇళ్లపై పలు వివరాలు తెలియజేశారు. రాష్ట్రంలో తొలివిడలో మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. వాటిని ఇప్పటి వరకు సుమారు 1.32 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాని తెలిపారు. జూన్? నెల పూర్తయ్యేనాటికి ఇంకో 72 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. రెండో విడత ఇళ్ల పథకాన్ని జూన్ 1న ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్? రెడ్డి ప్రారంభించనున్నారు. పైగా ఈ రెండో విడతో మరి కొన్ని అవకాశం కల్పించనున్నారు. ఒక్కొక్క నియోజక వర్గానికి 2 వేల ఇళ్లు మంజూరు చేయాలనే ఇటీవల కేబినెట్? సమావేశంలో నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇవ్వనున్నారు.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేపట్టాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు చేయాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు.

### గ్రీన్ ఎనర్జీ కారిడార్‌పై సీఎం సమీక్ష:

రాష్ట్ర సచివాలయంలో చంద్రబాబు విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్?ను అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్?కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్దం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు.

### డేటా సెంటర్లకు ఉపయోగం

అంతేకాకుండా గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్?ను సరఫరా చేసేందుకు ఈ నెట్?వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌలిక సదుపాయాలు పెరిగితే ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు. ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడంతోపాటు టైమ్ బౌండ్ కార్యక్రమంగా పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

పీఎం సూర్యఘర్ అమలులో 4వ స్థానంలో ఏపీ: పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధికారులతో చర్చించారు. ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మెగా వాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియలో భాగంగా రెస్కో మోడల్ అనుసరిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్టు చెప్పారు.

నెట్ జీరో విధానంలో హెల్తీ క్యాంపస్ లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకు హాస్టళ్లు, స్కూళ్లల్లో గుర్తించినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే ప్రభుత్వంపై విద్యుత్ భారం తగ్గుతుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్: ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక బీసీ వర్గాలకు 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఇక రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ప్రవాహ్ సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్న విధానాన్ని అధికారులు ప్రజెంట్ చేశారు. ఈ తరహాలో విద్యుత్ సరఫరా కోసం దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్ రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

### ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు

ఈ సమీక్షలో భాగంగా విద్యుత్ డిమాండ్ ఏ మేరకు ఉందనే విషయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. జూన్ 2026 నుంచి నవంబర్ 2026 వరకు ఏపీలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27 వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే ఏప్రిల్--మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48 శాతం నుంచి 16.77 శాతానికి విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు చెప్పారు. రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ(కంప్రెస్డ్ బయో గ్యాస్) ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా పాలసీ చేశామని, సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. డబ్ల్యూఈఎఫ్ సభ్యులతో సీఎం భేటీ: వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృంద సభ్యులు సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. సీ4ఐఆర్ ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కో-వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి రంగాలపై సీ4ఐఆర్ అధ్యయనం చేయనుంది. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సీ4ఐఆర్ కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. అంతేకాకుండా రిజల్ట్ ఓరియేంటేషనుతో సీ4ఐఆర్ పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని సీ4ఐఆర్ కు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో గనులశాఖ అక్రమాలు

## రూ.2,407 కోట్ల ఒప్పందాలకు లెక్కలు చెప్పాలని ఈడీ నోటీసులు

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో గనుల శాఖలో జరిగిన అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఒక సంచలన ప్రకటన విడుదల చేసింది. గనుల శాఖ మాజీ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడి, ప్రైవేట్ కంపెనీలతో చేతులు కలిపి నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారని ఈడీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన 3 ప్రముఖ కాంట్రాక్ట్ కంపెనీలు, వాటి నిర్వాహకుల ఇళ్లలో ఈ నెల 27న దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహించినట్లు ఈడీ అధికారికంగా ప్రకటించింది. ఇసుక టెండర్ల కేటాయింపు ప్రక్రియలోనే నాటి అధికారులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కారని, కొన్ని నిర్దేశిత కంపెనీలకు మాత్రమే లబ్ధి చేకూర్చేలా గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి ఏకపక్షంగా వ్యవహరించారని ఈడీ తన ప్రకటనలో పేర్కొంది.

ఈ ఇసుక స్కామ్‌లో భారీ ఎత్తున నిధుల మళ్లింపు జరిగిందనే పక్కా సమాచారంతో, మనీలాండరింగ్ నిరోధక చట్టం (ౖపీఎంఎ) కింద ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. హైదరాబాద్, జయపుర, కోయంబత్తూర్ వంటి ప్రముఖ నగరాల్లోని మొత్తం 8 కీలక ప్రాంతాలలో ఏకకాలంలో ఈ దాడులు జరిగాయి. ఇసుక తవ్వకాల కాంట్రాక్టులు దక్కించుకున్న ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, జీసీకేసీ ప్రాజెక్ట్స్, టర్న్‌కీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీల ప్రధాన కార్యాలయాలతో పాటు, వాటితో సంబంధం ఉన్న వ్యాపారవేత్తలు బోయినపల్లి శ్రీనివాసరావు, అశోక్ కుమార్, అలాగే గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి నివాసాల్లో ఈ తనిఖీలు సుదీర్ఘంగా కొనసాగాయి.

భారీ ఎత్తున నగదు, సంపద స్వాధీనం: ఈ సుదీర్ఘ సోదాల్లో ఈడీ అధికారులు భారీ ఎత్తున నగదు, విలువైన సంపదను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో రూ.1.53 కోట్ల లెక్కల్లో లేని నగదుతో పాటు, సుమారు రూ.1.30 కోట్ల విలువైన వెండి బిస్కెట్లు, అధికారులు జప్తు చేశారు. వీటితో పాటు 1,800 డాలర్ల విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన పలు స్థిర, చరాస్తుల కీలక భూ పత్రాలు, బినామీ ఆస్తుల డాక్యుమెంట్లు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, మొబైల్ ఫోన్లను ఈడీ సీజ్ చేసింది. పర్యావరణ నిబంధనలను, సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ు) ఆదేశాలను బేఖాతరు చేస్తూ, నదీ పరివాహక ప్రాంతాల్లో అనుమతించిన పరిమితి కంటే ఎక్కువ లోతుగా ఇసుకను తవ్వేసి తరలించారని ఈడీ నిర్ధారించింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ తవ్వకాలకు సంబంధించి సదరు కాంట్రాక్ట్ కంపెనీలకు గతంలో మైనింగ్ శాఖ జారీ చేసిన రూ.2,407 కోట్ల ఒప్పందాల ఉల్లంఘన డిమాండ్ నోటీసులపై పూర్తిస్థాయిలో లెక్కలు చెప్పాలంటూ ఈడీ అధికారులు నిందితులకు నోటీసులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ూజదీ) నమోదు చేసిన ఎఫ్ఐఆర్ (ఖీ×=) ఆధారంగా తాము ఈ మనీలాండరింగ్ దర్యాప్తును మరింత వేగవంతం చేసినట్లు ఈడీ స్పష్టం చేసింది.

## సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోంది

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన వారితో అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీలు నియోజకవర్గ బీఎల్ఏలకు శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ చేపట్టారు.

### సర్‌పై సమాలోచన కోసమే సమావేశం

సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని.. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు బీజేపీ యత్నిస్తోందని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. బంగాల్ తర్వాత పంజాబ్, తెలంగాణనే బీజేపీ టార్గెట్ చేసిందని.. కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోంది. పార్టీ సంస్థాగత నిర్మాణం, సర్‌పై సమాలోచన కోసమే సమావేశం ఏర్పాటు చేశాం. సంఘటన సృజన్ అభియాన్‌లో భాగంగా నూతన డీసీసీల ఎంపిక జరిగింది. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు బీజేపీ యత్నిస్తోంది. బంగాల్ తర్వాత పంజాబ్, తెలంగాణనే బీజేపీ లక్ష్యం."

### ప్రభుత్వమే మారిపోయిన పరిస్థితి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్?ఐఆర్ పేరిట సెక్యులర్? ఓట్లను తొలగించే ప్రక్రియ చాలా పకడ్బందీగా చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్? ఆరోపించారు?.బంగాల్?లో సుమారు 93 లక్షల ఓట్లను తొలగించారని తెలిపారు. అయితే అప్పీల్? చేసుకొనేందుకు కేవలం 30 లక్షల మందికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. సుమారు 62 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించాలని ఆరోపించారు. దీంతో ఆ రాష్ట్రంలో ప్రభుత్వమే మారిపోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు.

### నాయకులకు ప్రత్యేక శిక్షణ

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో రేవంత్? రెడ్డి నేతృత్వంలోని పార్టీ సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్లకు కాపాడుకొనేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు పూర్తి అవగాహన ఉన్న వారిని నియమించినట్లు తెలిపారు. నేతలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు.

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్..

-మొదటిపేజీ తరువాయి

అవుతున్నారు. తొలి విడతలో మొత్తం 4.50 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిల్లో ఇప్పటికే లక్ష ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకోగా.. వీరికి రూ.6,500 కోట్లు చెల్లించారు. తొలి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేశారు. రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల చొప్పున 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. తొలి విడతలో పూర్తయిన లక్ష ఇళ్లకు జూన్ 1,2వ తేదీల్లో గృహప్రవేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక తొలి విడతలో మంజూరు చేసిన వాటిల్లో మరో 2 లక్షల ఇళ్ల నిర్మాణం కూడా తుది దశకు చేరుకున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. జూన్ 1వ తేదీన కొరారి గ్రామంలో 28 మంది కొలాం ఆదివాసీలు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న ఇళ్లకు రేవంత్ గృహప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు పాల్గొననున్నారు.

### ప్రతీ ఒక్కరికీ రూ.5 లక్షలు

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. విడతల వారీగా వీటిని నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. ఇంటి నిర్మాణం పూర్తయ్యే కొద్దీ దశలవారీగా వీటిని అందిస్తోంది. అయితే 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్య ఇల్లు నిర్మించుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న తర్వాత అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనంతరమే నిజమైన లబ్దిదారులకు ఇళ్లను కేటాయిస్తున్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇళ్లను మంజూరు చేస్తున్నారు. ఇక జీపీఎస్, ఏఐ టెక్నాలజీతో ఉపయోగించుకుంటూ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ కూడా ప్రవేశపెట్టారు. ఫిర్యాదులపై 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటున్నారు. అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు..

## 'కూటమి ప్రభుత్వం మహిళల్ని ఓటు బ్యాంకుగా కాదు



-మొదటిపేజీ తరువాయి

మహిళల్ని ఓటు బ్యాంకుగా కాకుండా విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోంది. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిది. ప్రతీ తెలుగుదేశం కార్యకర్త ఎంతో సెంటిమెంటుగా భావించే మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా భావించవచ్చు. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం ఓ ముందడుగు వేసింది" -వంగలపూడి అనిత, హోంశాఖ మంత్రి రాష్ట్ర పురోగతిలో ఇదో ముందడుగన్న ఎమ్మెల్యే శ్రావణి: మహానాడు వేదిక ద్వారా 33 శాతం మహిళా బిల్లు రిజర్వేషన్ తీర్మానించినందుకు అనంతపురం జిల్లా మహిళల తరపున సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్?లకుసింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ మహిళా నాయకురాళ్లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీడీపీ స్థాపించినప్పటి నుంచి మహిళ లోకానికి పెద్ద పీట వేస్తోందనటానికి మరో నిదర్శనం అన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఆస్తిలో సగభాగం మహిళలకు కేటాయించేలా తీర్మానం చేశారని గుర్తు చేశారు. ఇవాళ రాష్ట్ర అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఉండాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్? 33 శాతం రిజర్వేషన్ బిల్లును తీర్మానించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇంధన పొదుపులో భాగంగా వర్చువల్ విధానంలో డిజిటలైజేషన్ అభివృద్ధి కోసం మహానాడు నిర్వహించటం ఎంతో గర్వించదగ్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి కొనియాడారు. దేశంలోనే రాష్ట్ర పురోగతి, అనేక అభివృద్ధి అంశాలపై ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఎమ్మెల్యే శ్రావణి పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రశ్నించినందుకు మహిళలని చూడకుండా అనేక విధాలుగా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు ఎన్నో చూసామన్నారు. ఈనాడు మహిళల అభివృద్ధి కోసం ఈ రిజర్వేషన్ కల్పించటాన్ని అనంతపురం జిల్లా మహిళల తరపున స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేశ్?కు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలుపుతున్నామన్నారు.

### టీడీపీ హయాంలోనే గుర్తింప

తెలుగుదేశం మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కింద రాజకీయ పదవులు కేటాయిస్తామని చేసిన తీర్మానం పట్ల అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో తెలుగు మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రం వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రెడ్డి అనంత కుమారి తదితరులు సమావేశమై ఈ సందర్భంగా అందరికీ మిఠాయిలను పంచారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని మహిళాసమాజమంతా నినాదాలు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే గుర్తింపు వచ్చిందని మహిళలంతా సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు ఘన సన్మానం

**అంకుశం న్యూస్ గోరంట్ల మే 29 :-** గోరంట్ల పట్టణ పరిధిలో ఉన్న గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయం వద్ద లక్ష్యం అకాడమీ �c జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ మేదర శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 50 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను శాలువాలు, ప్రశంసాపత్రాలు ముఖ్య అతిథుల చేత అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ మారెమ్మ దేవాలయ సేవా ట్రస్ట్ చైర్మన్, డాక్టర్ దేవరాజు స్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కోసం కృషి చేస్తున్న లక్ష్యం అకాడమీ కృషి వెలకట్టలేదని ఈ సందర్భంగా తెలిపారు. అంతే కాకుండా ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక కనబరిచినప్పుడు కన్న తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు ఎంతో సంతోషం కలుగుతుందని అంతేకాకుండా ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత శిఖరాన్ని చేరుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. మారెమ్మ దేవి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం మరింత విస్తృత స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. అలాగే రాబోయే విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక నగదు బహుమతులు అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 10,016, ద్వితీయ స్థానానికి రూ. 5,016, తృతీయ స్థానానికి రూ. 2,016 నగదు బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఈ ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందించి



మరింత కృషి చేయడానికి దోహదపడతాయని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవరాజు స్వామి పేర్కొన్నారు. లక్ష్యం జూనియర్ కళాశాల చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా మన గోరంట్లలోనే నాణ్యమైన విద్యను అందించే లక్ష్యం జూనియర్ కళాశాలలో చేరి తమ భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దుకోవాలి" అని సూచించారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎంఈఓ గోపాల్ , రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దేవాంగ జగదీష్ , లక్ష్యం జూనియర్ కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని చూసిన తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలను లక్ష్యం జూనియర్ కళాశాలలో చేర్పించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ దేవి స్వామి ట్రస్ట్ సభ్యులు పుటక శంకర. సాయినాథ్ రెడ్డి. రామ్మోహన్ రెడ్డి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూసేకరణ వేగవంతం చేయాలి

**- : జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్**

**అంకుశం న్యూస్, అనంతపురం, మే 29 :** జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పంపించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా ఇంచార్జి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నెడ్ క్యాప్, జాతీయ రహదారులు, రైల్వే, సోలార్ ప్రాజెక్టులు, ఏపీఐఐసీ, సంబంధించిన అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ



ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలాయింపులను పెండింగ్ లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్.హెచ్ 544డిలో మిగిలిపోయిన పనులకు సంబంధించిన భూసేకరణ, రైల్వే, సోలార్ ప్రాజెక్టులు, ఏపీఐఐసీ, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేసి పంపించాలన్నారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపాలిటీలలో సిపేజ్ ట్యాంక్ ప్లాంట్ లకి సంబంధించిన నివేదికను ఆయా మున్సిపల్ కమిషనర్ లతో మాట్లాడి పంపించాలని కళ్యాణదుర్గం ఆర్డీఓని ఆదేశించారు. మాజీ సైనికులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, ఎన్.హెచ్ పిడి తరుణ్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తహసీల్దార్లు, నెడ్ క్యాప్, రైల్వే, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

**- ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**అంకుశం న్యూస్, అనంతపురం, మే 29 :** రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో వరుసగా రెండవ శుక్రవారం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ వేరువేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ స్వీకరించారు.

- ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వరుసగా రెండవ వారం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద 74 ఉడేగోళం గ్రామానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా, మండల అధికారులు క్రమం తప్పకుండా ఈ గ్రామానికి రావడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి







వారికి సహకరించి పరిష్కరించుకోవాలని, ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలతో పాటు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం వరుసగా రెండవ వారం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈరోజు 25 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే గతవారం 36 అర్జీలను స్వీకరించడం జరిగిందని, అందులో రీసర్వేకి సంబంధించి రెండు అర్జీలను పరిష్కరించడం జరిగిందని, అన్ని అర్జీలు పురోగతిలో ఉన్నాయని, నిర్దేశిత సమయంలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పునఃపరిశీలనపై అప్రమత్తంగా ఉండండి





**- పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి, రాష్ట్ర కో ఆర్డినేటర్ గోపీనాథ్.**

**అంకుశం న్యూస్, రాయదుర్గం, మే 29:** స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్(రా×=)లో భాగంగా చేపట్టిన ఓటర్ల జాబితా పునపరిశీలన ప్రక్రియ పై రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో బీఎల్ఏ లతో నిర్వహించిన సమావేశంకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎస్ఐఆర్ రాష్ట్ర కోఆర్డినేటర్ గోపీనాథ్ లు హాజరయ్యారు. స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్(SIR) పై వారు బీఎల్ఏ లకు అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా పునపరిశీలన ప్రక్రియ పై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఓట్ల తొలగింపు కారణంగా ఎన్నికల ఫలితాలే తారుమారు అయ్యే పరిస్థితి ఉంటుంది కనుక గ్రామాల్లో ఏ ఒక్క ఓటరూ మిస్ కాకుండా చూడాలని బీఎల్ఏ లకు వారు సూచించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు త్వరలోనే రానున్నాయని, ఎన్నికలకు సందిగ్ధం అవ్వాలన్నారు. కార్యక్రమంలో సర్ కమిటీ సభ్యులు వెన్నం శివారెడ్డి, మంజునాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో దగ్ధం



**అంకుశం న్యూస్ ఉరవకొండ మే 29:** రైతులు కౌలు రైతుల జీవితాలతో చెలగాటమాడుతూ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాట మాడటం మానుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ద ముష్టూరు బోయ వెంకటేశులు పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండ మండల పరిధిలోని హామీదియాల గ్రామంలో కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు,కౌలు రైతులు పండించిన పంటలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అరకురగా ధరలు పెంచిన జీఓ బ్రతులను కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు కవులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఉపయోగకరమైన పథకాలు ప్రవేశపెడతామని బూటకపు మాటలు చెబుతూ అధికారం చేపట్టిన తర్వాత రైతాంగ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. రైతులు, కౌలు రైతులు,పేద, బడుగు, బలహీన వర్గాల కార్మికుల నడ్డి విరిచే విధంగా ఇష్టానుసారంగా పెట్రోల్, డీజిల్ ,గ్యాస్, విద్యుత్ బిల్లులను పెంచి రైతులు పండించిన పంటలకు మాత్రం పైసాలలో ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల నాయకులు మోపిడి సుంకన్న, కుల్లాయప్ప, పద్మావతి, వెంకటేసులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరువిడుదలకి ఎమ్మెల్యేకి ఆహ్వానం



**అంకుశం న్యూస్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మే 29:** తూర్పు డెల్టా పరిధిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సాగునీరువిడుదల కార్యక్రమంలో భాగంగా అనపర్తిఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్మురాలశెట్టి సునీల్ కుమార్ ఆహ్వానించారు. అనపర్తి మండలం రామవరంలో కలిసి సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం బ్యారేజ్ నుండి ఈనెల మే 31 న ఖరీఫ్ పంటకు సాగునీరు విడుదల చేసే కార్యక్రమానికి రావలిసినదిగా మురాలశెట్టి సునీల్ కుమార్ ఎమ్మెల్యే నల్లమిల్లి కి ఆహ్వాన పత్రిక అందజేశారు.

## లిఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులుగా సాకే భాస్కర్

**అంకుశం న్యూస్ ఉరవకొండ మే 29:** ఏపీటీఎఫ 1938 రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులుగా అనంతపురం జిల్లా ఉరవకొండ డివిజన్ కు చెందిన సాకే.భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు రాష్ట్ర కమిటీ తెలిపింది. శుక్రవారం విజయవాడలో ఏపీటీఎఫ 1938 రాష్ట్ర నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై అప్రమత్తంగా ఉండాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా పోరాడాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడానికి సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు,ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ నియమ నిబంధనలను అనుసరించి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమస్యల సాధనకై తన వంతుగా శక్తివంతం లేకుండా కృషి చేస్తానని సాకే భాస్కర్ తెలిపారు.



## పిర్యాదులను స్వీకరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అంకుశం న్యూస్, తూర్పుగోదావరి జిల్లా మే29:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో జనతా వారధి మీ సమస్య-మా బాధ్యతలో భాగంగా ప్రజల నుండి పిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో "జనతా వారధి" (మీ సమస్య - మా బాధ్యత) జిల్లా కమిటీ సభ్యులు, తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీర్మానం స్వాగతం

– శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి

**అంకుశం న్యూస్, అనంతపురం మే 29:** మహానాడు వేదికగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లుకు తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని, ఇందుకు అనంతపురం జిల్లా మహిళల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మహిళా నాయకురాళ్లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మేయర్ స్వరూప గారు, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న గారు, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శిలు కొండవీటి భావన గారు, పత్తి హిమబిందు గారు, అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి గారు, గుంతకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి గారు, తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రియాంక గారు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి భూలక్ష్మి గారు, గాండ్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్ విశాలాక్షి గారు, తెలుగుమహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ వస్తోందని, మహానాడు వేదికగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీర్మానం చేయడం ఆ పార్టీ మహిళల పట్ల ఉన్న నిబద్ధతకు మరో నిదర్శనమన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించే దిశగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు మహిళల




భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో 33 శాతం రిజర్వేషన్ బిల్లుకు తీర్మానం చేయడం హర్షణీయమన్నారు. ఇంధన పొదుపు, డిజిటలైజేషన్ ప్రోత్సాహం, సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించడం గర్వించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. రాష్ట్ర పురోగతి, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అనేక అంశాలపై ప్రభుత్వం ముందడుగు వేస్తోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రశ్నించిన మహిళలపై అక్రమ కేసులు నమోదు చేసి అనేక ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు రాష్ట్ర ప్రజలు చూశారని విమర్శించారు. అలాంటి పరిస్థితులకు భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రాజకీయ భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తీసుకొచ్చిన ఈ నిర్ణయం మహిళా లోకానికి కొత్త ఆశలు నింపుతుందన్నారు. మహిళల అభివృద్ధి, సాధికారత కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అనంతపురం జిల్లా మహిళల తరఫున హృదయపూర్వకంగా స్వాగతిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు..

## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్ప,

# విద్యార్థుల భవిష్యత్‌పై శ్రద్ధ లేదు

సీబీఎస్ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మౌనంగా ఉండడం, కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఆయనకు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ కంటే, తన ప్రభుత్వ మనుగడే ముఖ్యమని అర్థమవుతోందని అన్నారు.

రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టి, దానికి సంబంధించిన మీడియా కథనాలను కూడా జత చేసి, వాటిని ప్రజలు అందరూ జాగ్రత్తగా చదవాలని కోరారు. సీబీఎస్ఈ 'ఓఎస్ఎం' కోసం జూజువీూ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడంపై మొదటి రోజు నుంచే తాను స్వతంత్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే దేశంలోని యువతకు అసలు నిజం తెలుసుకునే హక్కు ఉందన్నారు. "సీబీఎస్ఈ కంప్యూటర్ స్క్రీన్ ఆధారిత మార్కింగ్ (ఓఎస్ఎం) టెండర్ల కోసం మూడుసార్లు పిలిచింది. మొదటిసారి ఒక్కరు కూడా టెండర్ వేయలేదు. రెండోసారి సరైన అర్హత ఉన్నవారెవరూ రాలేదు. చివరకు, మూడోసారి జూజువీూ కంపెనీకి టెండర్ వచ్చేలా, అర్హతలను, నిబంధనలను, సాంకేతిక ప్రమాణాలను మార్చారు. స్కానింగ్ క్వాలిటీ (రిజల్యూషన్?) కూడా తగ్గించారు. రోబోటిక్ స్కానర్ ఉండాన్న నిబంధనను తీసేశారు. సీఎంఎంఐ సర్టిఫికేషన్ స్థాయిని లెవెల్? 5 నుంచి లెవల్? 3కి తగ్గించారు. జవాబు పత్రాల మూల్యాంకనంలో తప్పులు జరిగితే వేసే జరిమానాలను కూడా రద్దు చేశారు. భారతదేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ అయిన టీసీఎస్ మూడో రౌండ్?లో అర్హత సాధించినప్పటికీ ఓడిపోయింది. కానీ గతంలో ఘోరమైన వైఫల్యాల రికార్డు ఉన్న జూజువీూ కంపెనీ మాత్రం టెండర్ దక్కించుకుంది. మరి ఈ రోజు సీబీఎస్?ఈ విద్యార్థులు దేని గురించి ఫిర్యాదు చేస్తున్నారు? సరిగ్గా స్కాన్ చేయని జవాబుపత్రాలు, పేజీలు కనిపించకపోవడం, పనిచేయని ఎవాల్యుయేషన్? పోర్టల్ గురించే కదా!" అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.



**దీనికి బాధ్యులు ఎవరు?**

దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు, కనీసం ఒకటి లేదా రెండేళ్లపాటు మరింత ప్రిపరేషన్ అవసరమని ఉపాధ్యాయులు సీబీఎస్?ఈని హెచ్చరించినప్పటికీ, తొందరపాటుతో దీనిని ముందుకు నెట్టారని రాహుల్? అన్నారు. "అందుకే నేను మళ్లీ అడుగుతున్నాను. జూజువీూ కంపెనీనే గెలవాలని ఎవరు అనుకున్నారు? ఆ కంపెనీ అర్హత సాధించేవరకు ఎవరు నిబంధనల స్థాయిని ఒక్కో మెట్టు తగ్గించారు? దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సీబీఎస్?ఈ స్పందిస్తూ అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెబుతున్నారు. ఇది సరైన సమాధానం కాదు. ఇది బాధ్యతారాహిత్యం. ఈ పనిని సరిగ్గా చేయగల ఉత్తమ కంపెనీకి నిజాయితీగా కాంట్రాక్ట్? ఇచ్చారా? లేదా? అనేది అసలు ప్రశ్న? " అని రాహుల్ గాంధీ నిలదీశారు.

**18.5 లక్షల మంది పిల్లల భవిష్యత్ ఏమిటి?**

నిబంధనలను పూర్తిగా మార్చేసిన తర్వాత మాత్రమే అర్హత సాధించిన ఒక కంపెనీ చేతికి 18.5 లక్షల మంది పిల్లల భవిష్యత్‌ను అప్పగించారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రశ్నలు అడిగినందుకు నన్ను విమర్శిస్తున్న బీజేపీ మంత్రులకు నేను చెప్పేది ఒక్కటే. నేను మొదటి రోజు నుంచి స్వతంత్ర న్యాయ విచారణను డిమాండ్ చేస్తున్నాను. దీనిని కేవలం సీబీఎస్?ఈకే పరిమితం చేయకుండా, జూజువీూ కంపెనీకి ఇచ్చిన ప్రతి కాంట్రాక్ట్?పై విచారణ జరపాలి. మన యువతకు నిజం తెలియాలి. మోదీజీ సీబీఎస్?ఈ గందరగోళంపై మీ మౌనం, విద్యాశాఖ మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం అనేది దేశానికి ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది. మీకు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం కాదు, కేవలం మీ ప్రభుత్వం పడిపోకుండా చూసుకోవడమే ముఖ్యం."

**ఆ కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేశారా?**

ఓఎస్ఎం కోసం సీబీఎస్ఈ జూజువీూ కంపెనీకి టెండర్ ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్) జైరామ్ రమేశ్ మండిపడ్డారు. "ఈ పరీక్ష నిర్వహణ కోసం కాంట్రాక్ట్ పొందిన జూజువీూ కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేశారా ఈ కంపెనీని గతంలో 'గ్లోబరీనా' అని పిలేచవారని, అది అనేక వివాదాల్లో చిక్కుకుందని సీబీఎస్ఈకి తెలియదా? లేదా మోదీ ప్రభుత్వంలోని రాజకీయ పెద్దల నుంచి ఈ కాంట్రాక్ట్ జూజువీూ కంపెనీకే ఇవ్వాలని ఏమైనా ఒత్తిడి వచ్చిందా? సీబీఎస్ఈ ఈ విషయంలో నిజాలు దాచకుండా వెండర్ల ఎంపిక, నిబంధనల మార్పు, పరీక్షలకు ముందు జరిగిన బోర్డు సమావేశాల వివరాలు అన్నింటినీ బహిరంగపర్చాలి. బురదజల్లే రాజకీయాలు పక్కనపెట్టి, ప్రధానమంత్రి స్వయంగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

# దేశంలో నైరుతి రుతుపవనాలు

ఈ ఏడాది దేశంలో కురిసే నైరుతి రుతుపవనాల వర్షపాతం, దీర్ఘకాలిక సగటులో 90 శాతంగానే నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ సీజన్‌లో ఈశాన్య భారతంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కానున్నట్లు ×వీణ పేర్కొంది. నైరుతి రుతుపవనాల సీజన్‌కు సంబంధించి ప్రకటించిన రెండో ముందస్తు అంచనాలో ఈ వివరాలను ×వీణ వెల్లడించింది. ఏప్రిల్ 13న విడుదల చేసిన మొదటి అంచనాలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 92 శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పుడు ఆ అంచనాలను మరికాస్త తగ్గించడంతో రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉందనే సంకేతాలను ×వీణ పంపింది.



**దీర్ఘకాలిక సగటుగా 90 శాతం వర్షం**

వాతావరణ శాఖ డైరెక్టర్? జనరల్? డాక్టర్? మృత్యుంజయ్? మహాపాత్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "జూన్?–సెప్టెంబర్? రుతుపవన కాలంలో దేశం దీర్ఘకాలిక సగటు(ఎలీూ) వర్షపాతంలో 90 శాతం వర్షాన్ని అందుకునే అవకాశం ఉంది. దీనికి ఎర్రర్ మార్జిన్ నాలుగు శాతంగా ఉంది" అని తెలిపారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రాంతీయ అంచనాల ప్రకారం, ఈశాన్య భారతదేశంలో దీర్ఘకాల సగటులో 94 నుంచి 106 శాతం మధ్య సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అయితే మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాలు, వాయువ్య భారతదేశం, రుతుపవనాల ప్రధాన సమయంలో ఈ సారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. జూన్? నెల అంచనాలను అందిస్తూ, దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా, దీర్ఘకాల సగటులో 92 శాతం కంటే తక్కువగా ఉంటుందని మృత్యుంజయ్? తెలిపారు.

**సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు**

మరోవైపు, జూన్? నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. "మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది" అని మృత్యుంజయ్ అన్నారు. ఉత్తర్?ప్రదేశ్ ?, హర్యానా, పంజాబ్?, బిహార్?, ఒడిశా, ఛత్తీస్?గఢ్?, గుజరాత్?, ఆంధ్రప్రదేశ్?లలో సాధారణం కంటే ఎక్కువగ వడగాలుల వీచే అవకాశం ఉంటుందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలలో కూడా వడగాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. సముద్ర పరిస్థితులపై మృత్యుంజయ్ మాట్లాడుతూ, "తటస్థ ఈఎన్?ఎస్?ఓ పరిస్థితులు ఎల్?నినో వైపు మారుతున్నాయని తెలిపారు. జూన్? నాటికి ఎల్??నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం 82 శాతంగా ఉందని, జూలై, ఆగస్టు నాటికి 90 శాతానికి పైగా పెరుగుతుందని అన్నారు. రుతుపవన కాలమంతా తటస్థ హిందూ మహాసముద్ర ద్విధ్రువ(ఐఓడీ) పరిస్థితులు కొనసాగుతాయని చెప్పారు.

**మే నెలలో నాలుగు శాతం అధిక వర్షపాతం**

ఇదిలా ఉండగా, జాతీయంగా మే నెలలో వర్షపాతం సాధారమం కంటే నాలుగు శాతం అధికంగా నమోదైందని ఐఎండీ తెలిపింది. మే 27 వరకు నమోదైన మొత్తం రుతుపవన వర్షపాతం సాధారణం కంటే ఒక శాతం అధికంగా ఉందని మృత్యుంజయ్? పేర్కొన్నారు. సాధారణంగా రుతుపవనాలు ప్రారంభమయ్యే తేదీ కంటే నాలుగు రోజుల ముందుగానే, మే 16న అండమాన్? నికోబార్? దీవుల్లోకి ప్రవేశించాయని ఆయన తెలిపారు. అప్పటి నుంచి అవి దక్షిణ అరేబియా సముద్రం, లక్షద్వీప్? ప్రాంతాలోకి విస్తరించాయని, వచ్చే వారంలోగా కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లోకి ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఆయన చెప్పారు. అలాగే పశ్చిమ ఆటంకాలు, తూర్పు గాలుల ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో వాయువ్య భారతదేశం అంతటా తీవ్రమైన వేడి నుంచి ఉపశమనం లభిస్తుందని, అలాగే పలు ప్రాంతాల్లో ఉరుములు, ఈదురు గాలులు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది.

## కేదారనాథ్‌లో వీఐపీ దర్శనాలకు చెక్

పవిత్ర కేదార్‌నాథ్ క్షేత్రంలో ఇకపై వీఐపీ దర్శనాలకు చెక్ పడనుంది. సాధారణ భక్తుల దర్శన విధానం పూర్తిగా మారనుంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేదార్‌నాథ్ ధామ్‌లో రోజురోజుకూ భక్తుల రద్దీ బాగా పెరుగుతోంది. దీనికి తోడు వీఐపీల తాకిడి కూడా ఎక్కువ అవుతోంది. దీనితో ఒక పద్ధతిలో దర్శన ఏర్పాట్లు లేకపోవడంతో సాధారణ భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని సరిదిద్దడానికి బద్రీనాథ్– కేదార్?నాథ్ ఆలయ కమిటీ (బీకేటీసీ) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఒక కొత్త నిబంధనల పత్రాన్ని విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇకపై భక్తులు ఆలయంలో సుగమ దర్శనం (సులువైన దర్శనం) చేసుకోవడానికి రూ.1100 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇకపై కేదారీశ్వరుడి సన్నిధికి వచ్చేవారు మంత్రులైనా, సెక్యూరిటీ గార్డులైనా, సాధారణ భక్తులైనా లేదా ఎంతటి ప్రముఖులైనా సరే, ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం కచ్చితంగా ఎంట్రీ స్లిప్ తీసుకోవాల్సి ఉంటుంది.

**భక్తుల సౌకర్యం కోసమే!**

'కేదార్‌నాథ్‌లో వాతావరణం చాలా దారుణంగా ఉంటుంది. అయినప్పటికీ నిరంతరం భక్తుల సంఖ్య పెరుగుతోంది. వారు ఈ ప్రతికూల వాతావరణంలో గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈ కీలక నిర్ణయం తీసుకున్నాం' అని ఆలయ కమిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్? సోహన్ సింగ్ రంగద్? తెలిపారు. యాత్ర నిర్వహణ మరింత క్రమబద్ధంగా, సురక్షితంగా, సమయపాలనతో కూడినదిగా మార్చడమే ఈ కొత్త విధానం ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, నిర్ణీత ఫీజు చెల్లించిన భక్తులకు ఒక నిర్దిష్ట సమయం లోపలే సుగమ దర్శనం చేసుకునే సదుపాయం కల్పిస్తారు. దీని వల్ల గంటల తరబడి క్యూలైన్లలో నిలబడే ఇబ్బంది తప్పుతుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో ఉన్న యాత్రికులకు ఇది ఎంతో ఊరట కలిగిస్తుంది.

**పూజారుల పరిస్థితి ఏమిటి?**

అయితే ఈ కొత్త విధానం అక్కడ ఉన్న పండాలు (పూజారులు), అక్కడున్న ఆశ్రితులపై కూడా ప్రభావం చూపనుంది. ఇదే ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఏళ్ల తరబడి వస్తున్న సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, ఇకపై పూజారుల ద్వారా వచ్చే భక్తులు (ఆశ్రితులు) కూడా కొత్త నిబంధనల ప్రకారం, కచ్చితంగా ఎంట్రీ స్లిప్? తీసుకోవాలని రూల్ పెట్టారు. ఈ చర్యల ద్వారా ఆలయ నిర్వహణపై బీకేటీసీ పూర్తి నియంత్రణ సాధించడానికి ప్రయత్నిస్తోందని స్థానికులు భావిస్తున్నారు. మరోవైపు, ఈ కొత్త నిబంధనల వల్ల అక్కడ చాన్నాళ్లుగా ఉన్న వీఐపీ సంస్కృతికి అడ్డుకట్టపడుతుందని మరికొందరు ఆశిస్తున్నారు. అంటే, ఇకపై ఎవరి రికమండేషన్లు, రికార్డులు అవసరం లేదు. అలాగే ఎవరి ప్రభావాలు, ఒత్తిళ్లు లేకుండా కేవలం ఫీజు చెల్లించి హాయిగా దేవుని దర్శించుకునే అవకాశం లభిస్తుందని వారు అంటున్నారు. ఈ విధంగా ఆలయ కమిటీ తీసుకున్న తాజా నిర్ణయంపై భక్తుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెరుగైన నిర్వహణ, సురక్షితమైన యాత్ర అనుభవం కోసం ఇది ఒక మంచి ముందడుగు అని కొందరు భక్తులు కొనియాడుతుంటే, భక్తి పేరుతో సాధారణ భక్తులపై అదనపు ఆర్థిక భారం మోపడమేనని మరికొందరు విమర్శిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలపై సోషల్ మీడియాలోనూ జోరుగా చర్చలు జరుగుతున్నాయి. కాగా, ప్రస్తుతం కేదార్?నాథ్ ధామ్?లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మంచుగాలులు వీస్తున్నాయి. అయినప్పటికీ భక్తులు మాత్రం భారీగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీకేటీసీ ప్రవేశపెట్టిన ఈ కొత్త నిబంధనలు రానున్న రోజుల్లో కేదార్?నాథ్? యాత్ర నిర్వహణ రూపురేఖలనే మార్చివేసే అవకాశం ఉంది.

## 'రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3నెలల్లోపు వెలువరించాలి'

హైకోర్టుల్లో విచారణలు, తీర్పుల్లో జాప్యంపై సుప్రీం కోర్టు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3 నెలల్లోపు వెలువరించాలని ఆదేశించింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో నిర్ణయాలు మరింత వేగంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఉద్ఘాటించింది. బెయిల్ దరఖాస్తులకు సంబంధించి కూడా అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. బెయిల్ దరఖాస్తులపై విచారణ పూర్తైన రోజే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. ఒకవేళ తీర్పును రిజర్వ్ చేస్తే, మరుసటి రోజు కచ్చితంగా తీర్పును వెలువరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నిర్దేశించింది. ఖైదీల విడుదలకు సంబంధించి పలు నిబంధనలు విధించింది. బెయిల్ లేదా శిక్ష నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే సంబంధిత జైలు అధికారులకు పంపాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఆ ఉత్తర్వులు అందిన వెంటనే, విచారణలో ఉన్న నిందితులను లేదా దోషులను సాధ్యమైనంత వరకు అదే రోజు లేదా మరుసటి రోజు జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. బెయిల్ ఉత్తర్వుల అమలుపై ట్రయల్ కోర్టు హైకోర్టుకు నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. కాగా, తాము జారీ చేసిన ఆదేశాల ఉద్దేశం ఏ ప్రత్యేక న్యాయమూర్తిపైనా, హైకోర్టు తీర్పుపైనా నిందలు వేసేందుకు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది."ఝార్ఖండ్ హైకోర్టు తీర్పును 10 మంది దోషులపై కేసులను క్రిమినల్ అప్పీళ్ల కోసం రిజర్వ్ చేయడంతో ఈ విచారణ ప్రారంభమైంది. ఇలా మూడేళ్ల వరకు దీనిపై తీర్పులు వెలువడలేదు. దీంతో తీర్పు వెలువరించాలంటూ సుప్రీంకోర్టులో ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయగా, వెంటనే వారం రోజుల్లోనే ఝార్ఖండ్ హైకోర్టు 75 తీర్పులను వెలువరించింది. ఈ క్రమంలోనే దీనిని పెద్ద సమస్యగా భావించిన సుప్రీంకోర్టు, తీర్పుల జారీలో న్యాయ జాప్యాన్ని పరిష్కరించడానికి అన్ని హైకోర్టుల పనితీరును క్లుప్తంగా సమీక్షించింది. ఆ తర్వాత, అన్ని హైకోర్టుల నుంచి సమాచారం స్వీకరించింది. దీనికి అన్ని హైకోర్టులు చాలా సహకరించాయి. చివరకు ఈ రోజు జాప్యాన్ని పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేశాయి. అలాగే వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. తీర్పులను రిజర్వ్ చేసిన మూడు నెలల్లోపు వాటిని వెలువరించడానికి హైకోర్టులు ప్రయత్నించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బెయిల్ విషయాలతో సహా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా హైకోర్టులను ఆదేశించింది. పిటిషన్ దారులు కూడా పారదర్శకతను కోరుకుంటున్న క్రమంలో తీర్పును రిజర్వ్ చేసిన తేదీని తమ వెబ్‌సైట్లలో ప్రదర్శించాలని హైకోర్టులను ఆదేశించింది. తీర్పు, తీర్పు వెలువరించిన తేదీ, తీర్పును అప్‌లోడ్ చేయాలని తెలిపింది. ఈ తీర్పు న్యాయ పంపిణీ వ్యవస్థలో ఎంతగానో దోహదపడుతుందని నేను భావిస్తున్నాను."

**సుప్రీం కోర్టు ఆదేశాలు**

వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 3 నెలల కంటే ముందే తీర్పులను ఆశిస్తున్నాం.

బెయిల్ దరఖాస్తులపై అదే రోజు తీర్పులు ప్రకటించడం ఆదర్శనీయమని, ఒక వేళ తీర్పు రిజర్వు చేస్తే మర్నాడే దానిని వెలువరించాలి.

బెయిల్‌పై తీర్పు వెలువడిన రోజునే జైలు అధికారులకు ఆర్డర్లను వెంటనే పంపించాలి.

విచారణలోని ఖైదీలను బెయిల్ లభించిన అదే రోజున, లేకపోతే మరుసటి రోజున విడుదల చేసేయాలి.

ట్రయల్ కోర్టులు నిబంధనలు పాటించిన వెంటనే ఆ విషయాన్ని సంబంధిత రాష్ట్ర హైకోర్టులకు తెలియజేయాలి.

తీర్పులో అమలు చేయాల్సిన భాగాన్ని మాత్రమే ఓపెన్ కోర్టులో వెల్లడించాలి.

ఇక తీర్పునకు గల కారణాలతో సహా పూర్తికాపీని ఏడు రోజుల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఈ మార్గదర్శకాలను అమలు చేయడానికి సంబంధిత హైకోర్టుల వెబ్‌సైట్‌లో ఆయా చీఫ్ జస్టిస్‌ల పర్యవేక్షణలో తగిన మార్పులు చేయాలి.

తీర్పు రిజర్వు చేసిన మూడు నెలల్లో వెలువరించకపోతే, దానిని రిజిస్ట్రార్ జనరల్ సంబంధిత హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎదుటకు తీసుకెళ్లాలి. తీర్పు వెలువరించేందుకు చీఫ్ జస్టిస్ మరో రెండువారాల సమయం ఇవ్వొచ్చు. అప్పటి తీర్పు రాకపోతే కేసును మరో బెంచ్‌కు కేటాయించాలి.

వాదనలు ముగిసి తీర్పు తేదీని రిజర్వు చేస్తే, దానిని హైకోర్టు వెబ్‌సైట్‌లో స్పష్టంగా వెల్లడించాలి.

ఆయా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్ ఈ మార్గదర్శకాలను తమ చీఫ్ జస్టిస్‌ల ముందుకు తీసుకెళ్లాలి.

2025లో ఝార్ఖండ్ హైకోర్టు వెలువరించిన తీర్పును వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడంపై వచ్చిన పిటిషన్‌ను విచారించి సుప్రీంకోర్టు ఈ మార్గదర్శకాలు జారీ చేసింది.